ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికారాబాద్ జిల్లా పూడురు మండలం దామమగుండం అటవీ ప్రాంతంలో భారత నౌకాదళం నిర్మిస్తోన్న వివిఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ కు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు శంకుస్థాపన చేస్తారు.
2. నేటి ప్రపంచంలో సృజనాత్మకత, నూతనత్వాల ఆవశ్యకత ఎంతైన ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.
3. హైదరాబాద్ నగరంలో దేవాలయాలపై దాడులు పెరగడం పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.
4. తెలంగాణ దివ్యాంగుల జాబ్ పోర్టల్ ను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ రోజు ప్రారంభించారు.

-----------------------------------

**దామగుండం**

వికారాబాద్ జిల్లా పుడూరు మండలం దామగుండం లో భారత నౌకాదళం రాడార్ కేంద్రం ఏర్పాటుకు సర్వం సిద్ధం అయ్యింది. నేవి రాడార్ ప్రాజెక్టు పనుల

శంకుస్థాపన కోసం రేపు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, నియోజకవర్గం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో నేవి రాడార్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్ లు కలిసి స్థాపన పనుల కార్యక్రమాన్ని శంకుస్థాపన భూమి పూజ చేయనున్నారు. దామగూడంలో 1174 హెక్టార్ల అటవీ భూములను నావికాదళానికి రాష్ట్రప్రభుత్వం బదిలీ చేసింది. తమిళనాడు తిరునెల్వేలిలో INS కట్టబొమ్మన్ రాడార్ కేంద్రం 1990 నుంచి సేవలు అందిస్తుండగా,రెండో స్టేషన్ దామగూడం అటవీప్రాంతంలో ఏర్పాటుచేయాలని 2010లో నిర్ణయించారు.

**STRINGER**

--------------------------------

**KTR**

వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో భారత నౌకాదళం కోసం అతి తక్కువ ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ తారక రామారావు వ్యతిరేకంచారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి మరోపక్క అతి తక్కువ ఫ్రీక్వెన్సీ రాడార్ ప్రాజెక్టుకు అంగీకారం తెలపడం అశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. భవిష్యత్ లో మూసీ నది పర్యావరణానికి ఇది ముప్పు అని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఈ రాడార్ ప్రాజెక్టును వ్యతిరేకించి హరిత హారం వంటి కార్యక్రమాలు చేపట్టామని ఆయన వివరించారు.

**PN**

--------------------------

**GOVERNOR**

ఈరోజుల్లో ప్రపంచంలో సృజనాత్మకత, నూతనత్వాలు కేవలం ఉపయోగపకరమే కాదని ఎంతో అవసరమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ లో పాదరక్షల రూపకల్పన అభివృద్ధి ఇన్ స్టిట్యూట్ ఎఫ్ డీడీ ఐ నాలుగోవ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అతి వేగంగా మారుతున్న పాదరక్షలు, ఫ్యాషన్, రిటైల్, తోలు వస్తువుల పరిశ్రమలలో నూతనత్వం, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ లు విజయానికి మూల స్తంభాలు వంటివని అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలు వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి జేయేష్ రంజన్ మాట్లాడుతూ.. తాము ఎంచుకున్న పరిశ్రమలో నాయకత్వ పాత్రలు తీసుకుని అర్థవంతమైన సేవలు అందించాలని పులుపునిచ్చారు. గ్రాడ్యూయేట్, పోస్ట్ గ్రాడ్యూయేట్ స్థాయిలో 108 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేశారు. ఎఫ్ డీడీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. నర్సిం హుగారి తేజ్ లోహిత్ రెడ్డి కూడా మాట్లాడారు.

**MSL**

-------------------------

**TEMPLE**

హైదరాబాద్ నగరంలో దేవాలయాలపై దాడులు పెరగడం పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సికింద్రాబాద్ లో దేవాలయంపై దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ దేవాలయం ధ్వంసానికి మానసిక వికలాంగులు , దొంగలు, కారణమని అంటూ

ప్రభుత్వం తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేవాలయాలను ధ్వంసం చేయడానికి కొన్ని రోజుల నుంచి కొన్ని విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలా ఉండగా కిషన్ రెడ్డి పోలీస్ కమిషనర్ సీపీ. ఆనంద్ తో ఈ విషయంపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తానని అన్నారు.  అవసరమైతే గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇలా ఉండగా ధ్వంసమైన గుడి దగ్గర నిరసనకు దిగిన బీజేపీ నాయకురాలు మాధవీలత తదితరులను పోలీసుల అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**PN**

--------------------------

**KISHAN**

వరంగల్ భద్రకాళి దేవాలయంలో ఈ రోజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రమంత్రిగా ప్రమాణం చేశాక భద్రకాళి దేవాలయాన్ని సందర్శించడం ఇదే తొలిసారి అని అన్నారు.  మంత్రిగా కొన్ని బాధ్యతల కారణంగా అమ్మవారి దర్శనానికి రావడం ఆలస్యమైందని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక దేవాలయాలను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని వాటిలో కొన్ని తెలంగాణలోని జోగులాంబ, భద్రాచలం, రామప్ప, బాల్కంపేట్ అమ్మవారి ఆలయాలు ఉన్నాయని అన్నారు.

**PTC/WGL**

------------------

**SAIBABA**

హైదరాబాద్ లో నిన్న మరణించిన ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, మానవ హక్కుల కార్యకర్త జీఎన్. సాయిబాబాకు కాంగ్రెస్ సీనియర్ నేత కేశవరావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తదితరులు నివాళులర్పించారు. మౌలాలిలోని సాయిబాబా సోదరుడు ఇంటిని సందర్శించి కేశవరావు, హరీష్ రావులు భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. కోర్టులో నిర్దోషిగా బయటపడిన ప్రొఫెసర్ సాయిబాబా మరణించడం దురదృష్టకరమని హరీష్ రావు పేర్కొన్నారు. అంతకుముందు సాయిబాబా భౌకతికకాయాన్ని శాసన సభ వద్ద గల అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద కొద్దిసేపు ఉంచారు. ప్రొఫెసర్ సాయిబాబా కోరిక మేరకు భౌతికకాయాన్ని కొత్త ఢిల్లీలోని ఒక ఆసుపత్రికి దానం చేయనున్నట్లు కుటుంబసభ్యులు చెప్పారు. అంతకుముందు సాయిబాబా కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి దానం చేశారు.

**DESK**

--------------------------

**సంగారెడ్డి**

త్రాగునీరు కలుషితమై 60 మందికిపైగా అస్వస్థతకు గురైన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలో జిల్లా అదనపు కలెక్టర్ బి

చంద్రశేఖర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఈరోజు పర్యటించారు. తాగునీరు కలుషితం కావడానికి కారణాలు పరిశీలించారు. బావిని, వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు.

**PTC**

--------------------------

**SEETHAKKA**

హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ వికలాంగులు ఉద్యోగ పోర్టల్ ను మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ డైరెక్టరేట్ హెల్ప్ లైన్ కు భర్తీ అయిన 10 మందికి నియామక పత్రాలను అందజేశారు. దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు పరిమితంగా లభిస్తున్నాయని చేప్పారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం దివ్యాంగులు అనేక కంపెనీల చుట్టు తిరగకుండా వారికి రిజర్వేషన్ కల్పించాలని కోకారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగలకు మద్దతుగా 5 శాతం సంక్షేమ నిధులు అదిస్తోందని అన్నారు. ప్రైవేట్ రంగంలో 4 శాతం రిజర్వేషన్ సాధించడానికి కృష్టి చేస్తోందని చెప్పారు. దివ్యాంగులకు పనిముట్లు, సహాయక ఉపకరణాలందించేందుకు ప్రభుత్వం బడ్జెట్ లో 50 కోట్ల రూపాయలు కేటాయించిందని సీతక్క తెలిపారు.

**PN**

--------------------------------

**BC**

రాష్ట్రంలో విద్యార్థులు ఈనెల 22వ తేదీన ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిల కోసం తరగతులు బహిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపనిచ్చారు. ఆ రోజున జిల్లా కలెక్టరేట్లను, ఎమ్మార్వో కార్యాలయాలను దిగ్బంధించాలని  విద్యార్థలుకు పిలుపునిచ్చారు. 4 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని ఉపకార వేతనాలను 5 వేల 500 నుంచి 10 వేల వరకు పెంచాలని కోరుతూ తరగతులు బహిష్కరించాలని కోరారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం కారణంగా డిగ్రీ కళాశాలలు మూసివేయాలన్న యాజమాన్య నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కృష్ణయ్య ఒక ప్రకటనలో కోరారు. ఇందువల్ల విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటుందని అన్నారు.

**SHANKAR**

-------------------------

**మంచిర్యాల జిల్లా**

ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నుండి తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ కొనసాగిస్తున్నట్లు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సంఘం ప్రకటించింది...ఈ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఫీజ్ రియంబర్స్మెంట్ రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు..తమ సమస్య పరిష్కారం కోసం కళాశాలల నిరవధిక బంద్ కు పిలుపు నిస్తున్నట్లు తెలిపారు.. అందులో భాగంగా రేపటి నుండి  మూడు రోజుల పాటు

శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు..ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పెండింగులో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.

**PTC**

------------------------

**నల్గొండ జిల్లా**

ఈనెల 20 నుండి నవంబర్ 2 వ తేదీ వరకు నల్గొండ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి చేనేత ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా చేనేత ,జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి చేనేత వస్త్ర ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 50 నుండి 60 చేనేత సహకార సంఘాలు వివిధ రకాల ఉత్పత్తులతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. చేనేత ఉత్పత్తులపై ప్రజలలో అవగాహన కల్పించేందుకే ఈ ప్రదర్శన ఉంటుందని, చేనేత ఉత్పత్తుల ప్రదర్శన తో పాటు అమ్మకం కూడా ఉంటుందని వివరించారు.

**PTC**

------------------------

**ప్రజావాణి - హైదరాబాద్**

ప్రజావాణి విజ్ఞప్తుల పరిష్కారానికి చొరవ చూపాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈరోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.

**PTC**

--------------------------